# కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు..

**● ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ● బీఆర్ఎస్‌లో చేరిన రావిచేడ్, రేఖ్యాతండా కాంగ్రెస్ కార్యకర్తలు**

కడ్తాల్, నవంబర్ 3: మోసపూరిత హామీలతో గ్రామాల్లో తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రేఖ్యా తండాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, రావిచేడ్ ఎంపీటీసీ గోపాల్ ఆధ్వర్యంలో మల్లేశ్, యాదగిరి, హరికృష్ణ, రాఘవేందర్, శేఖర్, రామకృష్ణ, ప్రశాంత్‌తోపాటు మరో 20 మంది, రేఖ్యాతండా సర్పంచ్ హరిచంద్‌నాయక్ ఆధ్వర్యంలో సంతోశ్, గణేశ్, రెడ్యా, రమేశ్‌తోపాటు మరో 10మంది కాంగ్రెస్ కార్యకర్తులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీలకు వారంటీ లేదని విమర్శించారు. రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే పాత రోజులు మళ్లీ వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేశ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు వీరయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.



కడ్తాల్ : పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## ప్రతి గడపలో ఓట్లు అభ్యర్థించాలి

కల్వకుర్తి/కల్వకుర్తి రూరల్, నవంబర్ 3: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ ప్రతి ఇంటింటి వెళ్లి ఓట్లు అభ్యర్థించాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం కల్వకుర్తి మున్సిపాలిటీ 11,12 వార్డులకు సంబంధించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ చైతన్య కిశోర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా ప్రతి గడపను తట్టాలని చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను గెలిపించే విధంగా శాయశక్తులా కృషి చేయాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలో వస్తే జరుగబోయే మేలు గురించి ఓటర్లకు అర్థం అయ్యే రీతిలో వివరించాలన్నారు. ఎన్నికలు అయ్యే వరకు కలిసి కట్టుగా ముందు కు సాగాలని కార్యకర్తలకు సూచించారు.

### బీఆర్ఎస్ పార్టీలో చేరికలు..

11, 12 వార్డులకు చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం సమక్ష్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై స్వచ్ఛందంగా అభివృద్ధిలో పాల్పంచుకునేందుకు బీఆర్ఎస్ పార్టీలో చేరామని, పార్టీలో చేరిన కార్యకర్తలు, నాయకులు చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, కౌన్సిలర్ బోజిరెడ్డి,యాదగిరి, వెంకటేశ్, మాధవరెడ్డి, పరమేశ్, సురేందర్‌రెడ్డి, హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



గుండూరులో కార్యకర్తలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి..

బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ది సంక్షేమం సమపాళ్ళలో జరుగుతాయని త్వరలో జరగనున్న ఎన్నికలలో కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఏఎంసీ చైర్మన్ విజయ్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుకార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రావు, వైస్ ఎంపీపీ గోవర్ధన్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండలం గుండూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గ్రామంలో ప్రతి గడప గడపకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్‌యాదవ్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేసి ప్రతి పక్షాలకు దిమ్మ తిరిగేలా తీర్పు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రుక్కయ్యా, పెద్దయ్యా, తిరుపతయ్యా, లక్ష్మయ్యా, శంకర్, రాంచంద్రయ్యా, నాగయ్యా, కార్యకర్తలు ఉన్నారు.

## హోరెత్తిన గులాబీ శ్రేణుల ప్రచారం



జర్పులతండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాడ్గుల, నవంబర్ 3: మండలంలోని జర్పుల తండా, పల్లెతండా, నాగిళ్ల గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుర్క జైపాల్ యాదవ్‌కు కారు గుర్తుకు ఓటు వేసి భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలోని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు వసురాంనాయక్, ఎంపీటీసీ చంటీ, మాజీ ఎంపీపీ జైపాల్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు పోలే యాదయ్యా, నరేందర్ నాయక్, ధసురునాయక్, నిరంజన్, అదిమల్ల శ్రీను, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

## తిమ్మినోనిపల్లిలో ర్యాలీ



వెల్దండ మండలం తిమ్మినోనిపల్లిలో బీఆర్ఎస్ ప్రచారం

వెల్దండ, నవంబర్ 3: మండలంలోని తిమ్మినోనిపల్లిలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గండికోట రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ బీఆర్ఎస్ పార్టీ ప్రచార కరపత్రాలు పంచారు. జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకుందామన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు శివ పాల్గొన్నారు.

## మొదటి రోజు ఒక్క నామినేషన్ దాఖలు

కల్వకుర్తి రూరల్, నవంబర్ 3: కల్వకుర్తి పట్టణంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో శుక్రవారం తొలిరోజు ఒకే ఒక్క నామినేషన్ దాఖలైంది. బాదేపల్లికి చెందిన రాజుగౌడ్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఈనెల 10వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నట్లు ఆర్‌వో శ్రీను తెలిపారు. కార్యాలయం వద్ద పోలీస్ బందోబస్తు, ఇరువైపులా 100 మీటర్ల వరకు బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## విద్యార్థులకు ఎస్ఈఏఎస్ పరీక్ష

కల్వకుర్తి రూరల్, నవంబర్ 3: కల్వకుర్తి పట్టణం, మండంలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ గురుకులాలలో శుక్రవారం విద్యార్థులకు ఎస్ఈఏఎస్ పరీక్ష నిర్వహించారు. పాఠశాలలోని 3, 6, 9వ తరగతి విద్యార్థులకు స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థులలో ప్రతిభా సామర్థ్యాలు తెలుసుకునేందుకు దోహదపడుతుందని ఎంఈఓ బాసునాయక్ పేర్కొన్నారు.

## ఉచిత డ్రైవింగ్ శిక్షణ

మాడ్గుల, నవంబర్ 3: మండలంలోని అప్పారెడ్డిపల్లిలో తెలంగాణ బ్లాక్ వాయిస్ సంస్థ ఆధ్వర్యంలో కొండా లక్ష్మన్ బాపూజీ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామీణ ప్రాంతంలో ఉండే యువకులకు ఆ సంస్థ అధ్యక్షుడు గోవింద్‌శ్రీధర్ ఉచిత డ్రైవింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభించారు. యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలోని సీలం ముత్యాలు, పల్లేటి వరుణ్, దినేశ్, శివలీల,చింటు, శివ, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాయమాటలు నమ్మి మోసపోవద్దు



శెట్టిపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆమనగల్లు, నవంబర్ 3: కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తోనే సాధ్యమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అర్జున్‌రావు అన్నారు. మండలంలోని శెట్టిపల్లి, గౌరారంలో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అర్జున్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయంలోనే కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందిందాని ఆయన అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని వారి మాటలు నమ్మితే గోస పడుతామని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, రై.స.స అధ్యక్షుడు నిట్ట నారాయణ, ఎంపీటీసీ నిట్ట మంగమ్మ, దోనాదుల కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గండికోట శంకర్, శ్రీనునాయక్, పరమేశ్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు వెంకటపురం శివ తదితరులు ఉన్నారు.

## తండాలను అభివృద్ధి చేసింది బీఆర్ఎస్సే



పడమటి తండాలో ప్రచారం చేస్తున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పలవెంకటేశ్

తలకొండపల్లి, నవంబర్ 3: ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దని, ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని గెలిపించాలని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జెడ్పీటీసీ ఉప్పలవెంకటేశ్ అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండలంలోని పడమటితండ, చెన్నారం గ్రామ పంచాయతిలో ప్రచారం చేశారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను గెలిపించాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు మేలు జరిగిందని, ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. దేశంలో 450కి పైగా పథకాలను అమలుచేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, ఆమనగల్లు మార్కెట్ చైర్మన్‌శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నర్సింహ, సర్పంచ్ బుజ్జి, పాండునాయక్, పుల్యానాయక్, బీచ్యానాయక్, రూప్లానాయక్, బద్య, చంద్రునాయక్, గాంసయనాయక్, దేవ్లా, దేవానంద్, హరిపింగ్, రూప్లా, హన్మనాయక్, లక్ష్మన్‌నాయక్, కిషన్, సక్రి, కోమటి, సువాలి, సువాలి, మారోని, జాంప్ల తదితరులు పాల్గొన్నారు.